

ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

## ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎర్రబెల్లి

పాలకుర్తి, నవంబర్ 3 : బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార రథాన్ని శుక్రవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. మండల కేంద్రంలో పూజలు నిర్వహించిన అనంతరం ప్రచార రథాన్ని పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు.



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ముస్లింలు, బీఆర్‌ఎస్ నాయకులు

## మైనార్టీల సంక్షేమానికి కేసీఆర్ సర్కారు కృషి

కొడకండ్ల, నవంబర్ 3 : మైనార్టీల సంక్షేమానికి బీఆర్‌ఎస్ సర్కార్ ఎన్నో సంక్షేమ పథకాలు తెచ్చిందని డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎండీ అసీఫ్ ఆధ్వ ర్యంలో శుక్రవారం ముస్లింల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేశ్వర్‌రెడ్డి, ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వంలోనే తమకు సంక్షేమ పథకాలు అందాయని, దయన్నకు మద్దతుగా ఉంటామన్నారు. అభివృద్ధికి ఓటేసి దయన్నను మరోసారి గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎన్నికల ఇన్‌చార్జి భానుకిరణ్, మండల పార్టీ అధ్యక్షుడు సిందే రామోజీ, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, వెంకటేశ్వర్‌రావు, మధుసూదన్, గాంధీనాయక్, అమరేందర్‌రెడ్డి, బాబర్, షన్న పాల్గొన్నారు.

### తండాలను జీపీలుగా మార్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం

స్వరాష్ట్రంలో గిరిజనులు, తండాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రత్యేక గ్రామపంచాయతీలను ఏర్పాటు చేసిందని, బీఆర్‌ఎస్, ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపునకు గిరిజనులు కృషి చేయాలని ఎంపీపీ ధరావత్ జ్యోతి, జడ్పీటీసీ కేలోత్ సత్తెమ్మ, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్యా మంగ్యానాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొడకండ్ల మండలంలోని గుమ్మలబండ తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పార్టీని, ఎర్రబెల్లి దయాకర్‌రావు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, తండా ఇన్‌చార్జి ఎండీ అసీఫ్, సర్పంచ్ మంజుల, వస్రామ్, మహేశ్‌నాయక్, పాషానాయక్, విజయరామ్మూర్తి పాల్గొన్నారు.



కొడకండ్ల : సమావేశంలో పాల్గొన్న గిరిజన నాయకులు, ప్రజాప్రతినిధులు

## మంత్రి ఎర్రబెల్లికి కూలీల మద్దతు

దేవరుప్పుల, నవంబర్ 3 : పాలకుర్తి మండంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం పర్యటించిన దయన్నకు సాదర స్వాగతం లభించింది. శాతాపురం దుబ్బతండాలో కూలీలు పనులకు వెళ్తుండగా గమనించి మంత్రి ఎర్రబెల్లి కారు ఆపి కూలీల వద్దకు వెళ్లారు. వారి క్షేమసమాచారాలు అడిగారు. అనంతరం తామంతా దయన్న పక్షమేనని, వచ్చే ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటేస్తామని కూలీలు మద్దతు తెలిపారు. మరోవైపు మంచిప్పుల గుడికుంట తండాలో మహిళలు డప్పు వాయిద్యాలతో దయన్నకు ఘన స్వాగతం పలికారు.



కూలీలతో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి

# నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేశా

- నెల రోజులు కష్టపడండి.. ఐదేళ్లు కాపాడుకుంటా...
- సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- ముఖ్యనాయకులతో సమావేశం



ముఖ్య నాయకులతో సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

పాలకుర్తి రూరల్, నవంబర్ 3 : సీఎం కేసీఆర్ సహాయ సహకారాలతో పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రగతి పథంలో ఉంచానని నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేశానని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, నీటి సరఫరాలశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలంలోని గూడూరు, తీగారం, శాతాపురం బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్యనాయకులు కార్యకర్తలతో అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించే వ్యూహంపై ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలకుర్తిలో ప్రతిపక్షాలకు డిపాజిట్ దక్కదన్నారు. సర్వేల ప్రకారం తాను సుమారు 60వేల మెజార్టీతో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తి మండలంతోపాటు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. గల్లీగల్లీకి సీసీ రో డ్లు వేశానన్నారు. డబుల్ రోడ్లను వేశానన్నారు. డబుల్ బెడ్‌రూం నిర్మించానన్నారు. సంక్షేమ పథకాలే పార్టీని విజయపథంలో నడిపిస్తాయన్నారు. సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదన్నారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోతో ప్రజల్లో బీఆర్‌ఎస్‌కు ఆదరణ పెరిగిందన్నారు. ప్రతి గ్రామంలో మెజార్టీ రావాలన్నారు. పాలకుర్తి అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లోకి వలసల జోరు సాగుతోందన్నారు. పార్టీ నాయకులు నెల రో జులు కష్టపడి పని చేయాలన్నారు. ఐదేళ్లు కాపాడుకుంటానని చెప్పారు. గెలుపు ఖాయమైందని మెజార్టీయే ముఖ్యమన్నారు. గూడూరు గ్రామానికి చెందిన కుట్టు శిక్షణ పొం దిన మహిళలు నామినేషన్ కోసం ఎర్రబెల్లి దయాకర్ రావు, ఉషా దంపతులకు రూ.11వేలు అందజేశారు.కార్యక్రమంలో వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి నారాయణరావు, మండల నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ నల్లా నాగిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, ఎఫ్‌ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మాచర్ల పుల్లయ్య, బీఆర్‌ఎస్ మండల ప్ర ధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ మదార్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు జర్పుల బాలునాయక్, మారుజోడు సంతోష్‌కుమార్, స ర్పంచులు మంద కొంరయ్య, పోగు రాజేశ్వరీశ్రీనివాస్, మొగుళ్ల కుమార్, వడ్లకొండ అరుణ, పసులాది సుశీల వెంకటేశ్, పూజరి రమాకాంత్, మాచర్ల అనిల్, బొరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.



పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## ప్రజా సంక్షేమమే ఎర్రబెల్లి ధ్యేయం

- జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్‌రావు
- పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం

పాలకుర్తి, నవంబర్ 3 : ప్రజా సంక్షేమమే పాలకుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పని చేస్తూ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని జడ్పీటీసీ పుస్కూరిశ్రీనివాస్‌రావు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోరుతూ శుక్రవారం పాలకుర్తి, గూడూరుతోపాటు పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి పనులను వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వీరమనేని యాకాంతరావుతో కలిసి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలోని ప్రతి హామీ నెరవేరుస్తారని తెలిపారు. సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు.

కార్యక్రమంలో బూత్ కన్వీనర్లు నాయకులు, కమ్మగాని రమేశ్, కాటబత్తి రమేశ్, ఏనుగుతల అశోక్, ఎండీ యా కూబ్, ఎండీ తహర, ఎండీ సర్వర్‌ఖాన్, వెంకటేశ్వర్లు, గణేశ్, బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు మేడారపు సుధాకర్, పన్నీరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

పాలకుర్తి రూరల్, నవంబర్ 3 : మండలంలోని దర్దేపల్లి శివారు గూడోల్లగూడెంలో బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త గూడ సోమయ్య కుమార్తె రుచిత అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు రుచిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ ఇమ్మడి ప్రకాశ్, ఉపసర్పంచ్ నల్ల బుచ్చిరెడ్డి, గూడ రాఘవులు, గ్రామశాఖ అధ్యక్షుడు జలగం ఆంజయ్య, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కడుదుల కరుణాకర్‌రెడ్డి, తాళ్లపల్లి కుమారస్వామి, గూడ ప్రతాప్‌రెడ్డి, అనుముల సోంమల్లు, చంద్రయ్య, మంద కుమారస్వామి, తాడేం సారయ్య, ముస్కు ఇంద్రారెడ్డి, జి సోంమల్లు, గూడ యాదయ్య ఉన్నారు.

### మృతుల కుటుంబాలకు..

తొర్రూరు/పెద్దవంగర, నవంబర్ 3 : తొర్రూరు మండలంలోని నాంచారిమడూర్ గ్రామ సీనియర్ నాయకుడు ఇమ్మడి రమేశ్ తండ్రి ఇమ్మడి వైకుంఠం, పెద్దవంగర మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు పసుల శోభన్ తండ్రి లచ్చయ్య శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్‌రావు మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకుంటాని తెలిపారు. నాంచారిమడూలో ఆమె వెంట సర్పంచ్ యాదలక్ష్మి, ఎంపీటీసీ సుకన్యరెడ్డి, ఇమ్మడి రమణ, గ్రామ నాయకులు గంట్లకుంటలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు యాదగిరిరావు, గ్రామ అధ్యక్షుడు కుమారస్వామి, గ్రామ రైతు బందు సమితి కన్వీనర్ శ్రీనివాస్, నాయకులు వెంకటనర్సు, ప్రసాద్ ఉన్నారు.

## మద్యం నిల్వలు, విక్రయాలపై సమాచారమివ్వాలి

### వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ స్వరూప

రాయపర్తి, నవంబర్ 3 : అక్రమంగా మద్యం నిల్వలు. విక్రయాలపై సమాచారం ఇవ్వాలని, ఎన్నికల నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్‌షాపులు, అనధికార మద్యం దుకాణాలపై కొరడా ఝులిపిస్తున్నట్లు వర్ధన్నపేట ఆబ్కారీ శాఖ సీఐ స్వరూప తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి బెల్ట్ షాపులు నిర్వహించినా, అక్రమంగా మద్యం నిల్వలు, మద్యం సరఫరా చేపడితే చర్యలు తప్పవన్నారు. ఇందుకు సంబంధించిన అబ్కారీ శాఖ రాష్ట్ర ప్రధాన కార్యాలయం టోల్ ఫ్రీ నంబర్ 1800-425-2523, వరంగల్ రూరల్ ఎక్సైజ్ కార్యాలయం నంబర్ 8702930190 లకు సమాచారం అందజేయాల్సిందిగా ఆమె కోరారు. బ్రాండీషాపులు, వైన్స్‌లలో జరిగే మద్యం విక్రయాలను సంబంధించిన వివరాలను తెలుసుకునేందుకు వినియోగదారులు తమ ఆండ్రాయిడ్ ఫోన్లలో VERIT అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని బాటిల్ వివరాలను స్కాన్ చేయడం ద్వారా నకిలీ మద్యం బాటిల్స్, ఇతర రాష్ట్రాల మద్యం వివరాలను గుర్తించవచ్చని ఆమె వివరించారు. మండల ప్రజలు ఆబ్కారీ శాఖకు సహకరించాల్సిందిగా ఆ శాఖ సీఐ స్వరూప కోరారు.

## గ్రామాల్లో బీఆర్‌ఎస్ బూత్ ఇన్‌చార్జీల నియామకం

రాయపర్తి, నవంబర్ 3 : మండలంలోని 40గ్రామ పంచాయతీలలో శుక్రవారం ఆయా గ్రామాల బీఆర్‌ఎస్ గ్రామ ఇన్‌చార్జిల సారథ్యంలో గ్రామ పార్టీ, గ్రామంలోని ముఖ్యనాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 100మంది ఓటర్లకు ఒక ఇన్‌చార్జీని, బూత్ ఇన్‌చార్జీలను నియమించారు. అనంతరం పార్టీ ఇన్‌చార్జిలు మాట్లాడుతూ గ్రామాల్లో బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల ఇన్‌చార్జిలు భూక్యా భద్రూనాయక్, మచ్చ సత్యం, కంది ప్రభాకర్, మునావత్ రవినాయక్, చత్రూనాయక్, సుధాకర్‌నాయక్, నరసింహా, హేమ్లా, సోమ్లా, దాసు, లచ్చిరాం, ఈర్యా, శంకర్, వెంకటేశ్, సూర్యప్రకాశ్, లక్‌పతి, వెంకన్న, చిన్నాల భద్రాద్రి, భూక్యా భిక్షపతి, బానోత్ లాలూనాయక్, దేవేందర్, లచ్చిరాం, రమేశ్, దర్గా, లింగ్యా, మహ్మద్ అశ్రఫ్‌పాషా, మండల శ్రీధర్, మహ్మద్ అన్వర్, ఉదయ్‌కుమార్, కత్తి యాకయ్య, గుమ్మడిరాజుల శ్రీనివాస్, కత్తి సోమన్న, చెన్నబోయిన యాకయ్య, మొర్రి రాజేందర్ పాల్గొన్నారు.



కాట్రపల్లిలో పాల్గొన్న నాయకులు